batukammanews.com TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

17 సెప్టెంబర్ 2026
గురువారం




2 లో

## కాంగ్రెస్ నేతల వల్లనే బీజేపీ గెలుపు మరింత సునాయాసం

రాహుల్ గాంధీ కన్నా రేవంత్ నయం
పీసీసీ చీఫ్‌కు కామన్ సెన్స్ లేదు,,,
పరిపాలనపై అవగాహన లేదు

కవిత ఔట్ డేటెడ్ పర్సన్
నిజామాబాద్ ఎంపీ
అర్వింద్ ధర్మపురి

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ, రాష్ట్ర స్థాయిలో రేవంత్ రెడ్డి, జిల్లా స్థాయిలో మహేష్ కుమార్ గౌడ్ వల్లనే బీజేపీ గెలుపు మరింత సునాయాసంగా జరుగుతుందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి అన్నారు. బుధవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీజేపీదే విజయమని, మరోసారి మోడి ప్రధాని కావడం ఖాయమని ప్రజల గుండెల్లో నిలిచిన వారే నిజమైన నాయకులని మొఖాలు చూస్తే ఓట్లు పడవన్నారు. రాహుల్ గాంధీ కంటే రేవంత్ రెడ్డే నయమని కుండబద్దలు కొట్టారు. రేవంత్ రెడ్డి చర్యలతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుంచి వన్యప్రాణులను తరిమి కొట్టారన్నారు. లక్షన్నర కోట్ల విలువ చేసే యూనివర్సిటీ భూములను దోచుకునేందుకే రేవంత్ ప్లాన్ చేశాడ న్నారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు కామన్ సెన్స్ లేదని, పరిపాలనపై అవగాహన లేదన్నారు. కవిత ఔట్ డేటె డ్ పర్సన్ అని కవిత ఏ టాక్స్ వల్లనే మాదవనగర్ కాంట్రాక్టర్లు పరిపోయారని అందువల్లనే ఆర్ వోబి ఆలస్యం అయిందని అన్నారు.

– నిజామాబాద్, బతుకమ్మ

30 రోజుల్లో విచారణకు ఆదేశాలు

388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఎందుకు చెప్పలేదు

కేసీఆర్ కుటుంబ పరిధిలో 400 పైచిలుకు ఎకరాల భూములున్నాయి

అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి

## కేసీఆర్ ఫాంహౌజ్ పై విచారణకు ఆదేశం



2 లో

హైదరాబాద్, బతుకమ్మ : మాజీ సీఎం కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లిలోని ఫాంహౌజ్ పై విచారణ చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం అసెంబ్లీ వేదికగా 30 రోజుల్లో ఫాంహౌజ్ లో భూముల వివరాలపై విచారణ జరిపి నివేదిక అందించాలని పేర్కొన్నారు. 700 ఎకరాల ఫాంహౌజ్ కేసీఆర్ కు ఉందో లేదో లెక్కలు తేల్చాలన్నారు. అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని కేసీఆర్ ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఫాంహౌజ్ లోని ప్రభుత్వ భూములను పేదలకు పంచిపెడుతామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో 22ఏ కింద నిషేధిత జాబితాలో నిరుపేదలకు సంబంధించిన ఆస్తులపై 30 రోజుల్లోగా న్యాయం జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ వేదికగా ప్రకటించారు. 22ఏ నిషేధిత జాబితా వివాదాల పరిష్కారానికి సీసీఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి, న్యాయ శాఖ కార్యదర్శి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఉన్నతాధికారితో కూడిన హైపవర్ ఆఫీసర్స్ కమిటీని నియమిస్తున్నట్టు తెలిపారు. నిషేధిత జాబితా 22ఏపై శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చపై ముఖ్యమంత్రి సుదీర్ఘమైన వివరణ ఇచ్చారు. నిజాంకాలం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆ తర్వాత తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు భూములకు సంబంధించి చేసిన చట్టాలు, వాటి చారిత్రక పరిణామ క్రమాన్ని సభలో వివరించారు. న్యాయమైన, చట్టబద్ధమైన అంశాల్లో నిరుపేద లకు అన్యాయం జరక్కుండా అవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రధానంగా ప్రభుత్వం గుర్తించిన 12 అంశాల్లో ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఆ 12 అంశాలను సభలో వెల్లడించారు. అర్బన్ ల్యాండ్ సీలింగ్ యూఎల్‌సీ భూములు పాక్షికంగా క్రమబద్ధీకరించిన, క్రమబద్ధీకరించని కాలనీలు. యూఎల్సీ మిగులు భూముల క్రమబద్ధీకరణ నిమిత్తం త్వరలోనే ప్రభుత్వం కొత్త విధానాన్ని ప్రవేశపెడుతుంది. ఈ పథకం పెండింగ్‌లో ఉన్న పాత దరఖాస్తులతో పాటు కొత్త దరఖాస్తులన్నింటికీ వర్తిస్తుంది. భూముల రిజిస్ట్రేషన్ క్రమబద్ధీకరణ ప్రక్రియలు రెండూ సమాంతరంగా ఏకకాలంలో చేపడుతాం. అధీకృత లేఅవుట్ల లోని ప్రభుత్వ భూములు (హెచ్ఎండీఏ/జీహెచ్ఎంసీ/డీటీసీపీ) కాంపిటెంట్ అథారిటీచే ఆమోదించబడిన లేఅవు ట్లలో పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ల దరఖాస్తులను పరిశీలించి, తగిన పరిష్కారం చూపేందుకు వారం రోజుల్లోగా ఒక సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేసి ఈ సమస్యను పరిష్కరిస్తామ న్నారు. ఇలాంటి ఆస్తుల క్రమబద్ధీకరణ త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం నూతన పథకాన్ని ప్రవేశ పెడుతుంది.



సింగాపూర్ వాణిజ్యమంత్రితో

## సీఎం రేవంత్ రెడ్డి సమావేశం

- పారిశ్రామిక పెట్టుబడులపై చర్చ
- తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనాల్సిందిగా ఆహ్వానం

2 లో

తెలంగాణలో సెమీకండక్టర్ల పరిశ్రమ ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు సింగపూర్ వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖకు చెందిన ఇంధన వాణిజ్య విభాగం ప్రకటించింది.

– హైదరాబాద్, బతుకమ్మ

## కొడిచెర్ల ఇసుక క్వారీ సందర్శన



2 లో

అన్ని హంగులతో ప్రభుత్వం నూతనంగా నిర్మించదల్చిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహ సముదాయాలను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి పోతంగల్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ స్కూల్ పనులను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. అకడమిక్, అడ్మిన్ బ్లాక్ లు, డార్మెటరీ, కిచెన్, డైనింగ్, ఇండోర్ గేమ్స్, క్రికెట్ గ్రౌండ్, ప్లే గ్రౌండ్, టీచర్స్ క్వార్టర్స్, సెక్యూరిటీ బ్లాక్, పార్కింగ్ తదితర నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల వివరాలు ఆరా తీశారు. మైల్ స్టోన్ ప్రకారం పనులు జరుగుతున్నాయా లేదా అని గమనించారు. నిర్దేశిత సమయం లోపు పనులన్నీ పూర్తయ్యేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలని టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అధునాతన వసతి, సదుపాయాలతో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులందరికీ ఒకే సముదాయంలో అన్ని అధునాతన సౌకర్యాలతో వసతిని కల్పిస్తూ, ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో అందరికీ ఆదర్శంగా నిలిచేలా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను అందుబాటులోకి తెస్తోందని అన్నారు.

– కోటగిరి, బతుకమ్మ

## చెల్లిని కాపాడబోయి అన్న ...

6 లో

చిక్లీ పెద్ద వాగులో అన్న గల్లంతు

చెల్లి సురక్షితం




### సింగాపూర్ వాణిజ్యమంత్రితో

# సీఎం రేవంత్ రెడ్డి సమావేశం



సింగపూర్ మినిస్ట్రీ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ పర్మనెంట్ సెక్రెటరీ ఆగస్టిన్ లీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. అసెంబ్లీలోని చాంబర్‌లో జరిగిన ఈ సమావేశంలో పారిశ్రామిక పెట్టుబడులపై చర్చలు జరిగాయి. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న సానుకూల అంశాలను ముఖ్యమంత్రి సమగ్రంగా వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక పరమైన సహకారం అందించాలని కోరారు. పెట్టుబడులకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. డిసెంబర్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనాల్సిందిగా ఆగస్టిన్ లీని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. మూసీ పునరుజ్జీవనం, భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సింగపూర్ ప్రతినిధులకు వివరించారు. తొలిదశలో మూసా, ఈసా నదుల సంగమం గాంధీ సరోవర్ వరకు మూసీ పునరుజ్జీవనం చేపడుతున్నట్టు తెలిపారు. మూసీ రివర్ ఫ్రంట్‌తో పాటు నైట్ ఎకానమీ అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేసినట్టు తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని పర్యాటకంగానే కాకుండా ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. భారత్ ఫ్యూచర్ సిటీని నెట్-జీరో సిటీగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించామని వివరించారు. ఇప్పటికే హార్వర్డ్, ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తమ ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు అంగీకరించిన విషయాన్నిముఖ్య మంత్రి ప్రస్తావించారు. పెట్టుబడులపై సానుకూలంగా స్పందించిన సింగపూర్ ప్రతినిధి బృందం సెమీకండక్టర్ల పరిశ్రమ ఏర్పాటు చేయడానికి సానుకూలంగా ఉన్నట్టు ఈ సందర్భంగా వెల్లడించింది. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావు, సింగపూర్ మినిస్ట్రీ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ, దక్షిణాసియా సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ చోంగ్, సింగపూర్ కాన్సుల్ జనరల్ విలియం చిక్ తో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.


# టెక్ట్స్ బుక్స్ ఆఫీస్ మేనేజర్ కు ఆర్టికల్ చార్జెస్ అఫ్ ఫ్రేమ్



Sd/-P.Madan Mohan,
Regional Joint Director (FAC)
School Education, Warangal

To
Sri.M.Srinivas, Superintendent while working as Manager, O/o the District Government Text Book Sales Office, Nizamabad, (through DEO Nizamabad)
Copy to the District Educational Officer Nizamabad.
Copy to the file

//t.c.f.b.o.//



Sales Office, Nizamabad are proposed to be sustained.

Report of DEO Nizamabad Letter Rc.No.1222/B4/2026, dated:18.07.2026.

Sd/-P.Madan Mohan,
Regional Joint Director (FAC)
School Education, Warangal

//t.c.f.b.o.//

నిజామాబాద్, బతుకమ్మ :జిల్లా కేంద్రంలోని స్టేట్ టెక్ట్స్ బుక్స్ ఆఫీసులో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగుల సర్వీస్ బుక్స్ మిస్సింగ్ వ్యవహారం లో మేనేజర్ కు ఆర్టికల్ అఫ్ చార్జెస్ ను ఫ్రేమ్ చేశారు విద్యాశాఖ సంచాలకులు. నిజామాబాద్ రాష్ట్ర ప్రభుత్వ పుస్తక కేంద్రం లో పని చేస్తున్న ఇద్దరు ఉద్యోగుల సర్వీస్ పుస్తకాలు కనిపించక పోవడంతో విద్యా శాఖలో చర్చనీయాశంగా మారిన విషయము అందరికీ తెలిసిందే..ఇద్దరు ఉద్యోగులు జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయడంతో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రొసీడింగ్.
=ఎ.అశీ.1222/దీ4/2026 ప్రకారం 1 జులై .2026 న రీజినల్ జాయింట్ డైరెక్టర్ కి రిపోర్ట్ పంపారు. ఆర్జెడి కి ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా జిల్లా కేంద్రంలోని స్టేట్ టెక్ట్స్ బుక్స్ ఆఫీసులో మేనేజర్ గా పనిచేస్తున్న ఏం శ్రీనివాస్ పై ఆర్టికల్ చార్జెస్ ఉత్తర్వులు ఈనెల 15 న ఆర్ జే డీ నుంచి వేలువడ్డాయి. దాని ప్రకారంగా పది రోజులలో సమాధానాలు ఇవ్వాలని ఆర్టికల్ చార్జెస్ ప్రేమ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులకు సరైన సమాధానం ఇవ్వని ఎడల సీసీఏ రూల్స్ ప్రకారంగా క్రమశిక్షణ చర్యలతో పాటుమేనేజర్ శ్రీనివాస్ సస్పెండ్ కావచ్చు అని సమాచారం.

# కొడిచెర్ల ఇసుక క్వారీ సందర్శన



వీటి ప్రాధాన్యతను గుర్తెరిగి, పనుల నాణ్యతలో ఎక్కడ కూడా రాజీ పడకుండా పూర్తి స్థాయిలో నిబంధనలు పాటించాలని అన్నారు. ఒక్కో యంగ్ ఇండియా ఇంటిగ్రే టెడ్ స్కూల్ లో సుమారు 2500 మంది పైచిలుకు విద్యార్థులు, 300 మంది వరకు బోధన, బోధనేతర సిబ్బంది ఉంటారని, వీరి అవసరాలకు సరిపడా మంచినీరు, డ్రైనేజీ వంటి వ్యవస్థలను ఏర్పాటు చేయాలని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు, నాణ్యతా లోపాలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పనులకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలని అన్నారు. అనంతరం కలెక్టర్ కొడిచెర్ల ఇసుక క్వారీని సందర్శిం చారు. క్వారీలో అందుబాటు లో ఉన్న ఇసుక నిల్వలను పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటె డ్ రెసిడెన్షియల్ స్కూల్ కు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం నిబంధనలను అనుసరిస్తూ ఈ క్వారీ ద్వారా ఇసుకను అందించాలని అధికారులను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాకు ఆస్కారం లేకుండా గట్టి నిఘా ఉంచాలని, సీ.సీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలని సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# దోమల ఇస్ప్రే చేయించిన సర్పంచ్.
# తడి హిప్పర్గ గ్రామ సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్నె

మద్నూర్, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం తడి హిప్పర్గ గ్రామంలో బుధవారం సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్నె ఆధ్వర్యంలో పలు వార్డులలో దోమల ఇస్ప్రే కొట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ముమ్మర పారిశుధ్య పనులు చేపడుతున్నామని, పరిసరాలను మాతో పాటు, గ్రామ ప్రజల భాగస్వామ్యంతోనే పారిశుధ్యం వైపు అడుగులు వేస్తున్నామని, రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండాలి అంటే ప్రజల యొక్క భాగస్వామ్యం ముఖ్యమని, ప్రజలందరూ సహకరించి పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. వర్షాకాలం రీత్యా పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉంది కాబట్టి, పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా దోమల బారి నుండి మనం రక్షించుకోవాలంటే మన ఇంటి చుట్టూ పరిసరాలను, పరిశుభ్రంగా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు




## కాంగ్రెస్ నేతల వల్లనే బీజేపీ గెలుపు మరింత సునాయాసం

కేసీఆర్ ది ఫాంహౌజ్ పాలన అని మరోసారి గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు ఇవ్వకపోవడం వల్లే జిల్లాలో అభివృద్ధి పనులు నిలిచిపోయాయన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలలో మోదీ ఫోటో పెట్టాల్సిందేనన్నారు. 22ఏ కారణంగా నిషేధిత జాబితాలో ఉన్న భూములను... రేవంత్ వెంటనే అందులోంచి తొలగించాలి అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**రేపు మోడికి మంచి ఆయుష్షు ఇవ్వాలని దీపం వెలిగించి ప్రార్థిద్దాం**

నరేంద్ర మోది ఒక వ్యక్తి కాదు,ఒక శక్తి.. మోది ప్రపంచ స్థాయి నేత అని,మోది అందరికి స్ఫూర్తి దాత.. మోది సిద్ధాంతాలు ఎందరినో ఆకర్షిస్తాయని ఎంపీ అర్వింద్ అన్నారు. మోదీ జన్మదినం సందర్భంగా సంకల్ప దివస్ పేరుతో నెల రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మోదీ జన్మదినం సందర్భంగా గురువారం (ఈ నెల 17న) సాయంకాలం అందరూ దీపం వెలిగించి ఆయనకు మంచి ఆయుష్షు ఇవ్వాలని అందరం ప్రార్థిద్దామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గోపిడి స్రవంతిరెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, గద్దె భూమన్న, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఫాంహౌజ్ పై విచారణకు ఆదేశం

సింగరేణి బొగ్గు గని ప్రాంతాలు (కోల్ బెల్ట్) సమస్యలపై జిల్లా స్థాయి ఉన్నతాధికార కమిటీని ఏర్పాటు చేస్తాం. ఈ కమిటీ పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి నిర్దేశిత అర్హత ప్రమాణాల మేరకు పరిష్కరిస్తుంది. జీవో నెంబర్ 59 సమస్య : కన్వేయన్స్ డీడ్స్ (హక్కు బదిలీ పత్రాలు) జారీ చేసిన 1,22,280 దరఖాస్తులను నిర్దేశిత అర్హతల ప్రాతిపదికన తుది పరిశీలన జరిపి పరిష్కరించడానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమిస్తుందన్నారు. మిగిలిన 18,590 పెండింగ్ దరఖాస్తులు నూతన క్రబద్ధీకరణ విధానం కింద పరిష్కరిస్తామన్నారు. జీవో నెంబర్ 118 (ఎల్బీ నగర్ నియోజకవర్గం)లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తాం. పరిష్కారమైన అన్ని కేసులను వెంటనే సెక్షన్ 22ఏ?నిషేధిత జాబితా నుంచి తొలగిస్తాం. అసైన్డ్ భూములలో నిర్మించిన గృహాలను అసైన్డ్ భూములన్నీ తెలంగాణ అసైన్డ్ భూముల (బదిలీ నిషేధ) చట్టం 1977 పరిధిలోకి వస్తున్నందున, ఈ అంశంపై సమగ్ర న్యాయ సమీక్ష , విస్తృతస్థాయి సంప్రదింపులు జరిపి నిర్ణయం తీసుకుంటాం. ఇందిరమ్మ పథకం?ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ప్రభుత్వ ఖర్చుతో నిర్మించిన ఇండ్లు ఈ అంశం అత్యంత నిరుపేదల ఆస్తులకు సంబంధించినది అయినందున, దీనిపై విస్తృతస్థాయి సంప్రదింపులు జరుపుతాం. ఇందిరమ్మ పథకం?లబ్ధిదారుని సొంత స్థలంలో ప్రభుత్వ ఖర్చుతో నిర్మించిన ఇండ్లు 5 సంవత్సరాల లాక్-ఇన్ పీరియడ్ (లావాదేవీల నియంత్రణ గడువు) ముగిసిన తర్వాత క్రయవిక్రయాలకు అనుమతి మంజూరు చేస్తాం. ప్రైవేటు పట్టా భూములు నాలా రుసుము చెల్లించని కేసులు నాలా ఛార్జీలు, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుములను కలిపి క్రయవిక్రయాలకు అనుమతిస్తాం. ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలు, అనధికార లేఅవుట్లు, కాలనీలు ఈ తరహా అనధికారిక లేఅవుట్లు నూతన క్రమబద్ధీకరణ పథకం పరిధిలోకి తీసుకొస్తాం. సికింద్రాబాద్ పరిధిలోని లీజ్ హోల్డ్ ఆస్తుల ఫ్రీహోల్డ్ క్రమబద్ధీకరిస్తాం. ఇలాంటి కేసులను 30 రోజుల నిర్దిష్ట వ్యవధిలో పరిష్కరించేందుకు అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేస్తాం. స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ సైనికుల అసైన్మెంట్ భూములు,భూదాన్ భూములను నిరుపేద, బలహీన వర్గాల గృహ నిర్మాణ అవసరాల కోసం భూమిని, ఆర్థిక వనరులను సమీకరించే ఉద్దేశంతో ఈ భూములను సమగ్ర ల్యాండ్ పూలింగ్ విధానం పరిధిలోకి తీసుకొస్తాం. ఈ విధానం ద్వారా సమీకరించిన నిధులను ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లోని నిరుపేద లబ్దిదారులకు బలహీన వర్గాల గృహ నిర్మాణ పథకాలకు వినియోగిస్తామన్నారు.

# గణేష్ మండపాలకు లడ్డుల పంపిణీ...

### – గణేష్ మండపాల వద్ద హనుమాన్ చాలీసా పారాయణం చేయాలి...



రుద్రూర్, బతుకమ్మ: మాజీ శాసనసభ్యులు బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ ఎండల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్, పార్వతి మురళిలు రుద్రూర్ గ్రామంలో గల గణేష్ మండపాలకు లడ్డూలను పంపిణీ చేశారు. అలాగే ప్రతి ఒక్క మండపం దగ్గర భక్తి పాటలు, భజన కార్యక్రమాలు భక్తి భావంతో చేసుకోవాలని ప్రతి ఒక్క మండపానికి అక్కడ ఉన్న నిర్వాహకులకు చెప్పడం జరిగిందన్నారు. తొమ్మిది రోజుల గణపతి నిమజ్జనం ముందు హనుమాన్ చాలీసా పారాయణం చదివిన తర్వాతనే శోభయాత్రలో పాల్గొనా లని తెలియజేశారు. మండలంలో గణేష్ మండపాలకు మొత్తం 90 లడ్డులు పంచడం జరిగిందని, రుద్రూర్ గ్రామంలో 42 లడ్డు పంచడం జరిగిందన్నారు.

# కల్లు ప్యాకెట్లపై ఎక్స్ పైరీ వివరాలు తప్పనిసరిగా ముద్రించాలి

## ఫుడ్ సేఫ్టీ అధికారికి ఆర్ఎస్పీ వినతి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న కల్లు డిపోలు, అలాగే జిల్లా కేంద్రంలోని కల్లు విక్రయ కేంద్రాల్లో సరఫరా చేస్తున్న కల్లు ప్యాకెట్లపై ఎక్స్ పైరీ తేదీ, తయారీ తేదీ, అందులో ఉపయోగించిన పదార్థాల పూర్తి వివరాలు, ఆల్కహాల్ శాతం వంటి సమాచారాన్ని ముద్రించడం లేదని, వాటిని తప్పనిసరిగా ముద్రించాలని కోరుతూ రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి కటారి రాములు




మాట్లాడుతూ కల్లు ప్యాకేట్లలో వినియోగదారులకు వారు తీసుకుంటున్న పానీయంలో ఎంత శాతం ఆల్కహాల్ ఉందో, చక్కెర శాతం ఎంత ఉందో, అది సహజసిద్ధంగా తాటి లేదా ఈత చెట్ల నుంచి సేకరించిన కల్లునా, లేక కృత్రిమంగా తయారు చేసినదా అనే విషయాలు తెలియడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో విక్రయించే ప్రతి మత్తు పదార్థంపై "మత్తు పదార్థాలు ఆరోగ్యానికి హానికరం" అనే హెచ్చరికను తప్పనిసరిగా ముద్రిస్తుంటారని, అయితే కల్లు ప్యాకెట్లపై అలాంటి హెచ్చరికలు లేకపోవడం సరైంది కాదన్నారు. వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా కల్లు ప్యాకెట్లపై పదార్థాల వివరాలు, ఆల్కహాల్ శాతం, తయారీ తేదీ, ఎక్స్పైరీ తేదీతో పాటు ఆరోగ్య హెచ్చరికను కూడా తప్పనిసరిగా ముద్రించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న కల్లు డిపోల నుంచి నమూనాలు (శాంపిల్స్) సేకరించి ఫుడ్ సేఫ్టీ ప్రమాణాల ప్రకారం పరీక్షలు నిర్వహించి, నాణ్యతా ప్రమాణాలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ పీ పార్టీ నేతలు పీట్ల. నరేష్, గోపాల్ సింగ్ ఠాగూర్, సుర్యపాల్, లతో పాటు తదితరులు పాల్గొన్నారు.





# భూభారతి పెండింగ్ దరఖాస్తులను నెలాఖరులోగా పరిష్కరించాలి

## కలెక్టర్ భవేష్ మిశ్రా

నిజామాబాద్ సిటీ , బతుకమ్మ : భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం ఆయన అన్ని మండలాల తహసిల్దార్లతో భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, ఇతర రెవెన్యూ అంశాలపై సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు ఎన్ని అని ఆరా తీస్తూ, వాటి పరిష్కారంలో జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ దరఖాస్తులను సమగ్రంగా పరిశీలన జరుపుతూ ఈ నెలాఖరులోగా అన్నింటిని పరిష్కరించాలని కలెక్టర్ గడువు విధించారు. జూలై 31లోపు వచ్చిన అర్జీలలో ఏ ఒక్కటి కూడా పెండింగ్ లో ఉండకూడదని అన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చొరవ చూపాలని, సుదీర్ఘ కాలం నుండి పెండింగ్ లో ఉన్న అర్జీలపై ప్రత్యేక దృష్టిని కేంద్రికరించాలని సూచించారు. దరఖాస్తుల పరిశీలన, పరిష్కారం, తిరస్కరణ విషయంలో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని, అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అర్హత కలిగిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు ఇసుక అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని, ఇసుక కేటాయింపులో అక్రమాలకు తావు లేకుండా, మధ్య దళారుల ప్రమేయం లేకుండా గట్టి నిఘా కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. గృహ నిర్మాణాలు చేపడుతున్న లబ్దిదారులను క్షేత్రస్థాయిలో సంప్రదించి, వారికి నిర్ణీత ధరకే ఇసుక కేటాయింపులు జరుగుతున్నాయా, లేదా అని ఆరా తీయాలన్నారు. ఎక్కడైనా అవకతవకలు జరుగుతున్నట్లు గుర్తిస్తే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని, అర్హులైన వారికి లాటరీ విధానం ద్వారా ఇళ్ళను కేటాయించాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్ఓ గీత, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# ఖరీఫ్ ధాన్యం సేకరణ, నిల్వ చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

## అధికారులతో సమీక్షలో కలెక్టర్ భవేష్ మిశ్రా

## అక్టోబర్ మొదటి వారం నుండే కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి వస్తాయని వెల్లడి

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : ఖరీఫ్ 2026-27 సీజన్ ధాన్యం సేకరణకు, సేకరించిన ధాన్యాన్ని జాగ్రత్తగా నిల్వ చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం సంబంధిత శాఖల అధికారులతో, తహసీల్దార్లతో కలెక్టర్ ఖరీఫ్ ధాన్యం సేకరణ అంశంపై సమీక్ష జరిపారు. ఈసారి జిల్లాలో 4.35 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేస్తున్నారని, 12లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నామన్నారు. ఇందులో 6.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించామని కలెక్టర్ సూచించారు. ఇందుకోసం జిల్లాలో ఈసారి అన్ని ప్రాంతాల్లో రైతులకు అందుబాటులో ఉండేలా 736 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. గత రబీలో 660 కేంద్రాలు కొనసాగగా, ఈసారి అదనంగా 76 కేంద్రాలను కొత్తగా ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటగా నిజామాబాద్ జిల్లాలో ధాన్యం దిగుబడులు చేతికి అందనున్న దృష్ట్యా, అక్టోబర్ మొదటి వారం నుండే రైతులకు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి కొనుగోలు కేంద్రంలో తగిన సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్



సూచించారు. గన్నీ బస్తాలు, తేమ కొలిచే యంత్రాలు, వేయింగ్ మెషీన్లు, టార్పాలిన్లు సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉండేలా ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. తగిన సదుపాయాలు సమకూర్చుకుని ఆన్లైన్ లో వివరాలు అప్లోడ్ చేసిన తరువాతనే ట్యాబ్ అందుబాటులోకి వస్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. కాగా, కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని ఈసారి రైస్ మిల్లులకు పంపే అవకాశం లేనందున ధాన్యాన్ని జాగ్రత్తగా భద్రపర్చేందుకు అవసరమైన గిడ్డంగులు, అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గిడ్డంగులతో పాటు మార్కెట్ కమిటీ గోడౌన్ లు, ప్రైవేట్ గిడ్డంగులను ధాన్యం నిల్వ కోసం క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. ఎక్కడ కూడా ధాన్యం నిల్వ చేసే విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. అవసరమైన పక్షంలో ధాన్యం భద్రపర్చేందుకు వీలుగా మూతపడిన రైస్ మిల్లులు, పరిశ్రమలతో పాటు ఫంక్షన్ హాళ్లు, అనువైన ఖాళీ స్థలాలను కూడా గుర్తించాలని తహసీల్దార్లకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు అందరూ సమన్వయంతో పని చేస్తూ, ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. సమావేశంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్ఓ గీత, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, డీసీఓ శ్రీనివాస్ రావు, సంబంధిత శాఖల అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.



# భార్య ముక్కు కొరికిన భర్త

## కోటపల్లి మండలంలో చోటు చేసుకున్న విచిత్ర ఘటన



మంచిర్యాల ,బతుకమ్మ :భార్యాభర్తల మధ్య గొడవలు తీవ్రరూపం దాల్చడంతో కోపోద్రిక్తుడైన భర్త భార్య ముక్కు ను కొరికిన ఘటన కోటపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కోటపల్లి మండల కేంద్రానికి చెందిన మమతకు అదే మండలం మల్లంపేట కు చెందిన ఎనగందుల మణిచందర్తో తొమ్మిదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గత నాలుగేళ్లుగా అదనపు కట్నం కోసం భార్యను వేధిస్తున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో మద్యానికి బానిసై కట్నం విషయంలో తరచూ గొడవ చేస్తున్నాడు. గత పది రోజుల క్రితం భార్య భర్తల మధ్య గొడవ జరగడంతో దీంతో భర్తపై విసుగు చెందిన మమత పిల్లలతో కలిసి తల్లిదం డ్రుల వద్దకు వచ్చింది.ఈ క్రమంలో మణిచందర్ తన కుటుంబ సభ్యులతో కోటపల్లి మండల కేంద్రంలోని తన భార్య అయిన మమత ఇంటికి వెళ్లి గొడవకు దిగాడు. మమత తండ్రి నారాయణపై దాడికి యత్నించగా, కాపాడే ప్రయత్నంలో అడ్డుగా వెళ్లిన భార్య ముక్కును బలంగా కొరకడంతో ఆమెకు తీవ్ర గాయమైంది. దీంతో కుటుంబ సభ్యులు మమతను హుటాహుటిన వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు కోటపల్లి ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# శబ్ద కాలుష్యం, పబ్లిక్ న్యూసెన్స్‌కు కారణమైన బుల్లెట్ బైక్ సీజ్

## ఆకతాయిపై బాల్కొండ పోలీసుల కేసు నమోదు



బాల్కొండ, బతుకమ్మ : బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి వేళ బుల్లెట్ ద్విచక్ర వాహనానికి శబ్ద కాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్‌ను అమర్చుకొని, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా నిర్లక్ష్యంగా వాహనం నడుపుతూ పబ్లిక్ న్యూసెన్స్‌కు కారణమైన వ్యక్తిపై బాల్కొండ పోలీసులు కేసు నమోదు చేశారు. అర్ధరాత్రి సమయంలో అధిక శబ్దంతో బుల్లెట్ బైక్‌ను నడుపుతూ వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న విషయాన్ని గుర్తించిన పోలీసులు వెంటనే స్పందించి , సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పబ్లిక్ న్యూసెన్స్, శబ్ద కాలుష్యానికి కారణమైన బుల్లెట్ ద్విచక్ర వాహనాన్ని ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ వాహనాలకు అధిక శబ్దాన్ని ఉత్పత్తి చేసే లేదా నిబంధనలకు విరుద్ధంగా మార్చిన సైలెన్సర్లను అమర్చుకోవడానికి ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో అధిక శబ్దంతో వాహనాలు నడుపుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించడం , భయాందోళనలకు గురిచేయడం , పబ్లిక్ న్యూసెన్స్‌కు పాల్పడటం వంటి చర్యలను ఏమాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్లు అమర్చుకున్న వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడం, ముఖ్యంగా రాత్రి వేళల్లో శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యతల్లో ఒకటని పోలీస్ కమిషనర్ తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వాహనాలను నడపకుండా పోలీస్ శాఖకు సహకరించాలని సీపీ సూచించారు.

# డాక్టర్ రామావత్ లాల్‌సింగ్‌కు ఘన సన్మానం

## చందూర్ మండల పరిషత్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం

చందూర్, బతుకమ్మ : చందూర్ మండలంలో మండల అభివృద్ధి అధికారి నీలావతి, మండల ప్రత్యేక అధికారి రజిత ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందిన కారేగాం తాండా సర్పంచ్ డాక్టర్ రామావత్ లాల్‌సింగ్‌ను మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తూనే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ పొందడం అభినందనీయమని తెలిపారు. డాక్టరేట్ సాధించిన డాక్టర్ రామావత్ లాల్‌సింగ్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఏ.ఈ. గోపి, కైఫ్, కేదేశ్వరి, ఎం.పి.ఓ. శ్రీనివాస్, సర్పంచులు మాధవి రెడ్డి, రవి సంజీవ్ తదితరులు పాల్గొని డాక్టర్ రామావత్ లాల్‌సింగ్‌ను అభినందించారు.



## కాంగ్రెస్ భవన్ లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రెండేళ్ళ సంబరాలు



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ రెండు సంవత్సరాలు విజయ వంతంగా పూర్తి చేసుకున్న సంద ర్భంగా ఆయనకు శు భాకాంక్షలు తెలుపు తూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి, బొబ్బిలి రామకృష్ణలు మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ ఎన్ఎస్ యుఐ నాయకునిగా రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎదిగారంటే ఆది ఆయన కృషికి నిదర్శనమని,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీని సవ్యదిశలో ముందుకు తీసుకుపోతున్నారని అన్నారు. ప్రభుత్వానికి, పార్టీకి మధ్య వారధిలా ఉంటూ కార్యకర్తలు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారని, పార్టీ జరిగే ప్రతి సమస్యను ముందుండి అందరిని సమన్వయ పరుస్తూ ముందుకు వెళ్తున్నారని అన్నారు. పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గాని, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించే విధంగా కృషి చేశారన్నారు. జిల్లాలో గ్రామ పంచాయతీలలో 70 శాతం కాంగ్రెస్ పార్టీ గెలిచిందని, రాష్ట్రంలో 7 మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 6 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందంటే మహేష్ కుమార్ గౌడ్ నిబద్ధతు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో గడుగు గంగాధర్, తాహెర్ బిన్ హందాన్, మేయర్ ఉమారాణి, రమేష్ రెడ్డి, రామ్ భూపాల్, కవిత రెడ్డి, రామకృష్ణ, కాపుకర్ గణరాజ్, రత్నాకర్, చాట్ల నరేష్, విపుల్ గౌడ్, యాదగిరి, సంతోష్, శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, బంటు బలరాం, అంతరెడ్డి రాజారెడ్డి, బొంబోతుల ప్రవీణ్ గౌడ్, ప్రవీణ్ యాదవ్, కరీముద్దీన్, ఎర్రం గంగాధర్, మనోహర్, మీసాల సుధాకర్, రేవతి, మలైకా బేగం, స్వప్న, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ ..



రుద్రూర్, బత్తుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని చిక్కడపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు గ్రామ సర్పంచ్ మచ్చుర్ రమేష్ చేతుల మీదుగా బుధవారం ఏకరూప దుస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం ప్రకాష్, మహిళా సంఘం అధ్యక్షురాలు శ్రావణి, ఉపాధ్యాయులు మారుతీ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు ఉన్నారు.

## భావితరాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందిలి



మోర్తాడ్, బతుకమ్మలి ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని భావితరాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, దేశ భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలుస్తారని మండల విద్యాధికారి సమ్మి రెడ్డి అన్నారు. మోర్తాడ్ మండల విద్యావనరుల కేంద్రంలో 2026 సంవత్సరానికి సంబంధించిన ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రదాన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాలు అందుకున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీ ఆర్ టీ యూ మోర్తాడ్ మండల అధ్యక్షులు రాములు, జనరల్ సెక్రటరీ ప్రగత్ కుమార్, యూ టీ యాఫ్ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, ాజ/ూ యూనియన్ అధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్యదర్శి శతీష్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అక్రమ అరెస్టులు నిర్బంధాలను విడనాడాలి

### ధర్నా చౌక్‌లో సిఐటియు నిరసన




నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంలో అంగన్వాడి, ఆశ కాంట్రాక్ట్ వర్కర్స్ ఇతర కార్మికుల ను ఆందోళన చేయకుండా ప్రభుత్వం అక్రమ అరెస్టులు, నిర్బంధాలను వీడనాడలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ లో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ ధర్నా సందర్భంగా కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షులు ఏ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కాలం దగ్గర పడుతున్నప్పటికీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు జరపటంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించటం వలన తమ సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం కొరకు శాంతియుత పోరాటానికి పోలీసులను ప్రయోగించి ముందుగానే అక్రమంగా అరెస్టులు చేస్తూ పోలీస్ స్టేషన్లలో మహిళలని కూడా చూడకుండా నిర్బంధించి ప్రజా స్వామిక హక్కులను కాలరా స్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబించే నిర్బంధాలను కాంగ్రెస్ పార్టీ అమలు జరపాలని చూడటం మాటలకు చేతలకు పొంతన లేకుండా పోతుందని వారన్నారు. గత పాలకులకు కార్మిక వర్గం తమ పోరాటాలను అణచివేస్తే చెప్పిన గుణపాఠమే నేటి ప్రభుత్వానికి పడుతుందని వారు హెచ్చరించారు. నిర్బంధాల ద్వారా ఉద్యమాలను, పోరాటాలను అంచాలనుకోవటం అవివేకం అవుతుందని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ ధోరణిని మార్చుకొని కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు జరపాలని అక్రమ అరెస్టులను, నిర్బంధాలను విడనాడాలని ప్రజాస్వామ్యంగా తమ సమస్యలను వెలిబుచ్చు అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల కార్మిక వర్గం మరింత సంఘటిత పోరాటాలకు సిద్ధపడాల్సి వస్తుందని బెదిరింపులను నిర్బంధాలను ఎదిరించటం సిఐటియుకు కార్మిక వర్గానికి కొత్తేమీ కాదని వారు అన్నారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జంగం గంగాధర్ ,స్వర్ణ, శ్రీనివాసరాజు, సాగర్, సుకన్య, శంషుద్దీన్ తదితరులతో పాటు వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# వెట్టి చాకిరి విముక్తికి కులమతాలకతీతంగా పోరాటం

### తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో రైతులకు లక్షల ఎకరాల భూ పంపిణీ

### సదస్సులో ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణ ప్రాంతంలో నిజాం పాలనలో దొరలు, భూస్వాములు, పట్వారీలు, దేశ్‌ముఖ్‌ల అరాచకం కొనసాగిందని ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్ తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రజలు, రైతులు సాయుధులై తిరగబడి పోరాటం చేశారని అన్నారు. కులమతాలకు అతీతంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చరిత్రలో నిలిచిపోయిందని తెలిపారు. మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లక్ష్యాలు--నేటి పరిస్థితి' అనే అంశంపై నగరంలోని పెన్షనర్స్ భవన్‌లో బుధవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఆమంచి నాగేశ్వర్ మాట్లాడుతూ అప్పట్లో నిజాంతోపాటు భూస్వాములు, దొరల వద్ద లక్షలాది ఎకరాల భూమి ఉండేదన్నారు. ఆ భూముల్లో పనిచేసేందుకు ప్రజలను, రైతులను వెట్టి చాకిరీకి ఉపయోగించుకునే వారని తెలిపారు. వెట్టి చేయబోమని ఎదురు తిరిగిన వారిపై తీవ్రంగా దాడులు చేసేవారని గుర్తుచేశారు. ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో దొరలపై తిరుగుబాటు ప్రారంభమైందన్నారు. ప్రజలు తమ వద్ద ఉన్న గుడిసెలు, కారం పొడి, చీపురు కట్టలు వంటి వాటితో పాటు సుమారు 10 వేల మందికిపైగా రైతులు, ప్రజలు తుపాకులు చేతబట్టి సైన్యంగా ఏర్పడి పోరాటం చేసినట్టు తెలిపారు. ఈ పోరాటంలో సుమారు 400 మంది ప్రజలు చనిపోయారని చెప్పారు. ఈ పోరాటం ఫలితంగా 'దున్నేవాడికే భూమి' అనే నినాదం వచ్చిందని, ఈ క్రమంలో 10 లక్షల ఎకరాలకు పైగా భూమిని రైతులకు కమ్యూనిస్టులు పంపిణీ చేశారని తెలిపారు. ఈ పోరాటంలో అనేక మంది ముస్లింలు సైతం ప్రాణాలు కోల్పోయారని, ప్రముఖులుగా షోయబుల్లాఖాన్, షేక్ బందగీ వంటి వారు ఉన్నారని తెలిపారు. కులమతాలకు అతీతంగా స్వేచ్ఛ కోసం ప్రజలు పోరాటం చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వేచ్ఛ కోసం నాడు జరిగిన పోరాటం తర్వాత కూడా సమసమాజం ఏర్పడలేదన్నారు. సామాజిక న్యాయం అందరికీ అందని పరిస్థితి ఉందని తెలిపారు. డబ్బున్న వారికి ఒక న్యాయం, డబ్బు లేని వారికి మరో న్యాయం అన్నట్టుగా వ్యవస్థ మారిందని విమర్శించారు. చివరకు దేవుడి వద్ద కూడా వివక్షను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. సమాన హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.
తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్మోహన్ రావు అధ్యక్షత వహించగా డాక్టర్ రవీంద్రనాథ్ సూరి, పెన్షనర్స్ యూనియన్ నాయకులు ఈవీఎల్ నారాయణ, శిర్ప హనుమాన్లు, ప్రసాద్, సాంబశివరావు, సిర్ప లింగయ్య ఆలపించిన పాటలు శ్రోతలను అలరించాయి.





# గణేష్ మండపాల నిర్వకులతో సమన్వయ సమావేశం





నందిపేట్ బతుకమ్మ.:నిజామాబాద్ జిల్లా నందిపేట, డొంకేశ్వర్ మండలం లోని గణేష్ మండప నిర్వాహకుల తో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిఈ కార్యక్రమం నికిముఖ్య అతిథులుగా ఆర్మూర్ అడిషనల్ కమిషనర్ అఫ్ పోలీస్ వెంకటేశ్వరరెడ్డి. హాజరుకాగా గణేష్ మండప నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, నిమజ్జన వేడుకల కు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరించడం జరిగింది, డీజే లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు అని తెలియ చేశారు, మండపాల వద్ద రాత్రి సమయంలో తప్పనిసరిగా నిర్వాహకులు అందుబాటులో ఉండాలని, మండపాల వద్ద ఫైర్ సేఫ్టీ కోసం ఇసుక బకెట్ లు, డ్రంమ్ లలో నీరు ఉంచుకోవాలి అని తెలిపారు, డీజే లను ఎవరైనా వాడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలియజేశారు, ఈ కార్యక్రమం లో ఆర్మూర్ రూలర్ సిఐ జాన్ రెడ్డి నందిపేట్ ఎంపీడీవో , ఏడి , ఏఈ లు ఎలక్ట్రిసిటీ సిబ్బంది మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, అన్ని గ్రామాల గణేష్ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# కళా భారతి ఆడిటోరియం పనులను వేగవంతం చేయాలి

## కలెక్టర్ భవేష్ మిశ్రా





నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ క్యాంప్ ఆఫీస్ స్థలంలో నిర్మిస్తున్నకళా భారతి ఆడిటోరియం పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. బుధవారం ఆయన ఆడిటో రియం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ వేడుకల కోసం అధునాతన సదుపాయాలతో గ్రౌండ్ ఫ్లోర్ సహా ఐదు అంతస్తులతో నిర్మిస్తున్న భవన సముదా యం పనుల వివరాల గురించి ఆర్ అండ్ బీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేదిక, రెండు బ్యాంకెట్ హాల్స్, సుమారు 1400 మంది కూర్చునే సామర్థ్యంతో ఆడిటోరియం, ఆర్ట్ గ్యాలరీ పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ఇప్పటికే ఫ్రేమ్ వర్క్ పూర్తయినందున మిగతా పనులను కూడా వేగవంతంగా జరిపించాలని కలెక్టర్ సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం జిల్లా కేంద్రంలో సరైన వేదికలు లేనందున కళాభారతి ఆడిటోరియం పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించి అందుబాటు లోకి తేవాలని ఆదేశించారు. పనులను ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తూ, నాణ్యతతో జరిగేలా చూడాలన్నారు. పనుల ప్రగతిని ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని సూచించారు.

**ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి అనువైన స్థలాల పరిశీలన**

అన్ని హంగులతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహ సముదాయాల నిర్మాణాల కోసం ఎంపిక చేసిన స్థలాలను కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం పరిశీలించారు. గుండా రం గ్రామంతో పాటు, నాగారం నందిగుట్ట ప్రాంతాల్లోని స్థలాలను కలెక్టర్ పరిశీలించారు. సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఆర్ అండ్ బీ ఈ.ఈ ప్రవీణ్, రెవెన్యూ శాఖ, ఇంజినీరింగ్ విభాగం అధికారులు ఉన్నారు.

# విద్యార్థులతో కలిసి భోజనం పరిశీలించిన సర్పంచ్ ధర్మ తేజ

**మధ్యాహ్న భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి.**

**వంటశాల, సరుకులు, పరిశుభ్రతపై తనిఖీ.**





బాన్సువాడ బతుకమ్మ : కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని గ్రామ సర్పంచ్ అరిగే ధర్మ తేజ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశా లకు చేరుకున్న సర్పంచ్ ముందుగా మధ్యాహ్న భోజనం తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. వంట గదిలో నిల్వ ఉంచిన సరుకుల నాణ్యత, వంట చేసే ప్రదేశంలోని పరిశుభ్రత, విద్యార్థులకు భోజనం అందించే విధానాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి చేశారు. భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించారు. భోజనం రుచి ఎలా ఉంది, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా, నాణ్యతపై ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరిగే ధర్మ తేజ మాట్లాడు తూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యమే సమాజానికి పునాది అని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పోషకాహారం అందించా లనే ఉద్దేశంతో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి పౌష్టికాహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని వంట ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచ్ ఆదేశించారు.





# కామారెడ్డిలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

## సీపీఎం ఆధ్వర్యంలో రంగచారికి నివాళులు

కామారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా కేంద్రం మున్సిపల్ కార్యాలయం ముందు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా కామారెడ్డి పట్టణానికి చెందిన పణిహారం రంగాచారికి ఘనంగా నివాళు లర్పించాం. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా కామారెడ్డి ముద్దుబిడ్డ రంగాచారి కి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో 4000 మంది కమ్యూనిస్టుయోదదులు అమరవీరులయ్యారని అలాగే లక్షలాది ఎకరాల భూమిని పంపిణీ చేసిన వెట్టి చాకిరినుండి విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదే అన్నారు . పణి హారం రంగాచారి కామారెడ్డి గూడెం వాసి అని, హై స్కూల్ చదువు తరువాత హైదరాబాద్ చేరుకున్న రంగాచారి కార్మిక సంఘాలల్లో పని చేస్తూ నిజాం నవాబుకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాలలో పాల్గొ న్నాడు.

మంచి చిత్రకారుడు రంగాచారిగారన్నారు. వి. నరసింహారెడ్డి,రంగాచారి జీవితచరిత్ర రాసారు. రంగాచారి పేరుతో గ్రంథాలయం నిర్మించడానికి పూను కొవాలన్నారు. తెలంగాణరాష్ట్రప్రభుత్వ ం రైతాంగ సాయుధ పోరాటాన్ని అధికారికంగా నిర్వహించడానికి సిద్ధం కాకపోవడం విచారకరమన్నారు. దున్నేవారికే భూమి అన్ని సాయుధ పోరాట ఆశయాన్ని సాధించే వరకు మడిమతిప్పని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా. కార్యదర్శి. ఎల్ దశరథ్ రాజిరెడ్డి రాజేశ్వర్ సిపిఐ జిల్లా కార్యదర్శి. జిల్లా నాయకులు లక్ష్మణ్, రాజిరెడ్డి, శ్రీనివాస్, బైరమ్మ, పద్మ,రాజమణి,లక్ష్మి, మైపాల్, శ్రీనివాస్, దేవయ్య, గౌతమ్, నర్సింలు,బాబు, రాజారాం, జి రాజు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యకర్తలు పాల్గొన్నారు

# ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

## మహిళ దుర్మరణం నలుగురికి గాయాలు

మాచారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా పాల్వాంచ మండల శివారులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొట్టడంతో మహిళ అక్కడికక్కడే మ-తి చెందగా మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక పోలీసుల కథనం ప్రకారం కామారెడ్డి నుంచి కరీంనగర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును పాల్వాంచ మండలం చుక్కాపూర్ శివారులో ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుచిత్ర అనే మహిళ అక్కడికక్కడే చనిపోగా, మరో నలుగురు గాయపడ్డారు. గాయపడిన వారిని కామారెడ్డి జనరల్ ఆసుపత్రికి తరలించారు. అందులో కొందరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ జీజీహెచ్ కు రిఫర్ చేసినట్లు తెలిసింది.

## ఘనంగా రిలయన్స్ మార్ట్

# నాలుగో వార్షికోత్సవం

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆగ్రో చైర్మన్ బాలరాజ్**



బాన్సువాడ బతుకమ్మ : కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని రిలయన్స్ మార్ట్ నాలుగో సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రిలయన్స్ మార్ట్ నిర్వాహకులకు నాలుగో వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ వినియోగదారుల ఆదరణ పొందడం అభినందనీయమని అన్నారు. స్థానికంగా ఇటువంటి సంస్థలు ఏర్పడటం వల్ల ప్రజలకు నిత్యావసర వస్తువులు ఒకే చోట అందుబాటులోకి రావడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. రిలయన్స్ మార్ట్ మరింత అభివృద్ధి చెంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కాసుల బాలరాజ్ ఆకాంక్షిం చారు. వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సేవా ప్రమాణా లను మరింత పెంచాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో మార్ట్ నిర్వాహకులు, సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొని రిలయన్స్ మార్ట్‌కు నాలుగో వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# టీపీసీసీ చీఫ్ కు శుభాకాంక్షలు తెలిపిన భీమ్ గల్ కాంగ్రెస్ నాయకులు

## రెండు సంవత్సరాలు పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి ఈరవాత్రి, మానాలలు

భీమ్ గల్, బతుకమ్మ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తన పీసీసీ చీఫ్ పదవి దిగ్విజయంగా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంద ర్భంగా భీమ్ గల్ పట్టణ కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రభుత్వ విప్ ఈరవత్రి అనిల్, మాజీ డిసిసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డిలు కేక్ కట్ చేసి మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమ్ గల్ పట్టణ అధ్యక్షుడు పర్స అనంతరావు, మాజీ మండల అధ్యక్షుడు బోదిరే స్వామి, మాజీ పట్టణ అధ్యక్షులు జై జై నరసయ్య, మాజీ ఎంపీపీ కన్న సురేందర్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆరేపల్లి నాగేంద్ర బాబు, బాల్కొండ మండలం మాజీ అధ్యక్షులు గున్నల వెంకటేష్ గౌడ్, బంగ్లా దేవేందర్, సుంకరి సురేష్,గట్టు మురారి, మేకల శీను, అనిల్ గౌడ్, పఠాని జేమ్స్, నరేందర్,శీను,రవి,రాజేశ్వర్, కల్పన, గంగమణి, ఎంకమ్మ , బాల్కొండ మండల నాయకులు, ఎర్గట్ల మండల నాయ కులు, వేల్పూర్ మండలం నాయకులు, వివిధ గ్రామ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ

17 సెప్టెంబర్ 2026 గురువారం

## ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ కలిసిన సర్పంచ్...



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ గ్రామాభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయించి తోడ్పాటును అందించాలని రుద్రూర్ గ్రామ సర్పంచ్ ఇందూర్ సునీత చంద్రశేఖర్ బుధవారం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కార్ ను హైదరాబాద్ లో వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులతో మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. రుద్రూర్ గ్రామం మేజర్ పంచాయతీ కావడంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయాల్సిందని, గ్రామాభివృద్ధి కొరకు ఎంపీ నిధులను కేటాయించాలని వారు ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ ను కోరారు. ఈ సందర్భంగా శాలువా పూలమాలతో ఎంపీని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీని కలిసిన వారిలో ఉప సర్పంచ్ షేక్ నిస్సార్, వార్డ్ మెంబెర్స్ వెంకటేష్, కర్రోళ్ల పోశెట్టి, శివ, కృష్ణ కాంగ్రెస్ నాయకులు షేక్ నజీర్, కోతి అంజయ్య, పార్వతి నరేష్, రాజా గౌడ్, జనగరి నర్సింలు, సంగరి రాజా, శేఖర్ లు ఉన్నారు.

## సమస్యలపై ఎంపీ అరవింద్‌కు వినతి



వేల్పూర్, బతుకమ్మ :మండలంలోని రామన్నపేట్ గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బేల్దారి నవీన్ ఆధ్వర్యంలోఅయ్యాల ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామీ బీజేపీ నాయకులు బుధవారం నిజామాబాద్ ఎం. పి ధర్మపురి అరవింద్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఇందులో భాగంగా రామన్నపేట్ నుండి వేల్పూర్ మండల కేంద్రం వరకు గతంలో బి. టి రోడ్డు సాంక్షన్ అయ్యిందని, సగం పని అయ్యాక మధ్యలో నిధులు లెవని చెప్పి పనిని ఆపివేశారని తెలపగా ఆర్ అండ్ బి మినిష్టర్ తో మాట్లాడి పనులు ప్రారంభింపజెస్తానని ఎం. పీ హామీ ఇచ్చారు. హై స్కూల్ లో పీ ఈ టిని ఏర్పాటు చేయాలని కోరగా డీ ఈ ఓ తో మాట్లాడారు. గ్రామానికి బస్సు సౌకర్యం లేదని తెలపగా ఎం పి డీ. ఎం. ఓ తో బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఎం. పి మాట్లాడి చెప్పారు. ఎంపీని కలిసిన వారిలో శ్రీ అయ్యాల ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు ఎలుక శ్రీనివాస్ గౌడ్, కల్లెడ ఆశన్న, బీజేపీ నాయకులు నేరల్ల శ్రీధర్ గౌడ్, జాగిరపు కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా మైనార్టీల చేరిక

### కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ నాయకులు



భీమ్ గల్, బతుకమ్మ మండలంలోని జగిర్యాల గ్రామపంచాయతీ పరిధిలోని తురక కాషి కాలనికి చెందిన మైనార్టీలు బుధవారం భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై మాజీ ఎమ్మెల్యే, మాజి విప్ ఈరవత్రి అనిల్, మాజీ డీసీసీ ప్రెసిడెంట్ మానాల మోహన్ రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ తీర్థంను పుచుకొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ఈరవత్రి, మానాలలు వారికి పార్టీ కండవాను కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అందరు ఐక్యంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# లబ్ధిదారులు దళారులను నమ్మి మోసపోవద్దు

### -గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్...

రుద్రూర్, బతుకమ్మ : డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులు దళారుల నమ్మి మోసపోవద్దని, అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందజేయాలని గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ సూచించారు. బుధవారం రుద్రూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. గతంలో కొంతమంది దళారులు అర్హులైన వారికి కాకుండా, వారికి కొమ్ము కాసిన వాళ్లకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందజేశారని వివరించారు. కుల సంఘాలతో సమావేశమై అసలైన నిరుపేదలకు కాకుండా అనర్హుల పేర్లు నమోదు చేసి అవకతవకలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ విషయంలో అవకతవకలకు పాల్పడిన సందర్భాలు ఉన్నాయని ఆమె సూచించారు. కావున లబ్దిదారులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. ఇప్పుడు ఉన్న ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం అని, దొరల పాలన కాదు అని పేర్కొన్నారు. ఈసారి పంపిణీ చేసే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో ఎలాంటి అవకాతవకలకు పాల్పడకుండా గ్రామ సభ ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో, తహసీల్దార్, గ్రామ పెద్దల సమక్షంలో డ్రా నిర్వహించి, లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ షేక్ నిస్సార్, వార్డు మెంబర్లు పర్వీన్ బేగం, ఆమంద్ వెంకటేష్, కోతి పార్వతి, పార్వతి పూజీత, బొంబాయి విమల, కుర్ల పోశెట్టి, వడ్ల అమృత, బక్క శివకుమార్, గొర్ల కృష్ణ, సాగరిక పాల్గొన్నారు.



## గుమ్మడి నర్సయ్య, పోటు రంగారావు లను సన్మానించిన గడ్కోల్ వీడీసీ




సిరికొండ, బతుకమ్మ :ప్రజల మనిషి, ఐదు సార్లు ఎమ్మెల్యే గా గెలిచినా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యను, మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావులను గడ్కోల్ వీడీసీ మంగళవారం ఘనంగా సన్మానించారు. గడ్కోల్ గ్రామంలో రెండు రోజులుగా జరుగుతున్న సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులలో పాలొనడానికి వచ్చిన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యను , మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావును వారు సన్మానించారు. ఈ సందర్భంగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ రైతంగాం నేడు తీవ్రమైన సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ప్రభుత్వాలు, పాలకవర్గాలు రైతుల్ని పట్టించుకున్న పాపాన పోలేదని వారు ఆవేదన వ్యక్త చేశారు. వ్యవసాయ రంగం ఈరోజు దివాల తీసి పూర్తిగా సంక్షోభంలో కూలిపోయిందన్నారు . సిరికొండ మండలం ముఖ్యంగా గడ్కోల్ లాంటి గ్రామాలు ఉద్యమాలకు ముఖ్య కేంద్రాలుగానే కాకుండా వ్యవసాయ రంగంలో విప్లవత్మకమైన కృషికి కేంద్ర బిందువుగా నిలిచాయన్నారు. గడ్కోల్ రైతంగం రాష్ట్ర వ్యాపిత రైంతగానికే కాకుండా వ్యవసాయ రంగానికే తలమాణికం అన్నారు. ఈ కార్యక్రమం లో సీపీఐ(ఎంఎల్ ) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యురాలు కె రమ, అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) కేంద్ర ప్రధాన కార్యదర్శి కే రంగయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఎ ప్రభాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం చిన్న చంద్రన్న, తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణ, ఏఐపికెఎంఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి రామకృష్ణ విడిసి చైర్మన్ కె సంతోష్ రెడ్డి, కోశాధికారి ఎం భూషణ్ రెడ్డి, సాయికుమార్ ధర్మన్న, కేపీ రెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చెల్లిని కాపాడబోయి అన్న...



మాక్లూర్, బతుకమ్మ : క్షనీకావేశం చెల్లి ఆత్మ హత్య చేసుకునేందుకు వాగులో కి దూకెందుకు వెళ్లిందని తెలిసిన అన్న ఆమెను కాపాడేందుకు యత్నించి నీటిలో మునిగి గల్లంతు అయ్యారు. ఈ ఘటనలో అన్న మృతి చెందగా... చనిపోయింద నుకున్న చెల్లి సురక్షితంగా బయట పడింది మాక్లూర్ మండలం చిక్లీ - నవీపేట్ మండలం జన్నాపల్లి మధ్యలో బుధవారం సాయంత్రం ఈ ఘటన జరిగింది...స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపిన సంఘటనలో నవిపెట్ మండలంలో ని జన్నె పల్లి గ్రామానికి చెందిన చెందిన అల్లె గణేష్ ( 26)అతని సోదరి లయ ల కుటుంబం లో గొడవ జరిగింది. బుదవారం సాయంత్రం సమీపంలోని చిక్లీ పెద్ద వాగు లోకి చెల్లి ఆత్మహత్య చేసుకోవడానికి వేళ్తుంది అనే సమాచారంతో అన్న పరిగెత్తుకుంటూ వెళ్ళాడు .అంతలోపే చెల్లి వాగు వద్ద కనిపించకుండా పోయింది. చెల్లి వాగులో దూకిందని భావించిన గణేష్, చెల్లి ని కాపాదెందుకు వాగులో దుకారు.. గణేష్ కు ఈత రాకపోవడం తో అతని బాబాయ్ తో పాటు మరి కొందరు అతన్ని పైకి లాగేందుకు యత్నించి విఫలం అయ్యారు. గణేష్ నీట మునిగి గల్లంతు అయ్యారు. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారాన్ని అందించారు. మాక్లూర్ పోలీస్ లు పెద్ద వాగు వద్దకు చేరుకొని గజ ఈతగాళ్ళ చేత గాలించగా గణేష్ మృతదేహం దొరికింది. చెల్లి కూడా గల్లంతు అయిందని పిర్యాదు మేరకు రాత్రి వరకు గాలించిన ఫలితం లేకుండా పోయింది. చీకటి పడిందని గురువారం ఉదయం లయ కోసం వాగులో గాలించాలని పోలీస్ లు, గజా ఈతగాళ్ళు వెనుదిరిగారు.గురువారం



తెల్లవారు జామున లయ ను గ్రామస్తులు గుర్తించి షాక్ కు గురయ్యారు. వెం టనే కుటుంబ సభ్యులకు సమాచా రం అందించారు. లయ సైతం ఏమి మాట్లాడలేని స్థితిలో ఉండటం తో అసలు కారణాలు ఏంటి అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.వాగులో ఇద్దరు గల్లంతు అయ్యారు అని కేసు నమోదు చేసిన పోలీస్ లు ఒకరు సురక్షితంగా బయట పడటం తో అకోణం లో విచారణ జరుప నున్నారు.

### అంబేద్కర్ పై కల్పిత నాయకుడు పుస్తకం రాసిన

# హమారా ప్రసాద్‌ను అరెస్టు చేయాలి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ భీమ్ రావు అంబేడ్కర్ పై "కల్పిత నాయకుడు " అంటూ పుస్తకం రాసిన దేశ ద్రోహి హమారా ప్రసాద్ మీద దేశ ద్రోహం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఎంఈఎఫ్, మాదిగ ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం,అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నగరంలోని 3వ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. 18వ తేదీన హమారా ప్రసాద్ పుస్తకం రిలీజ్ కాకుండా నిలువరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మారుతి, మాదిగ ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మహేష్, సలహాదారులు గంగాధర్, భూమయ్య, అంబేడ్కర్ సంఘం జిల్లా బాధ్యులు దుర్గయ్య, రాజా నరేష్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కేశపురం రమేష్ లు పాల్గొన్నారు.

